

జాతీయస్థాయిలో దండగర్ర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

కేంద్ర పర్యాటక, అటవీ మంత్రిత్వ శాఖ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (న్యూఢిల్లీ) సంయుక్తంగా జాతీయస్థాయి ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన 5, 6, 7, 8, 9వ తరగతి విద్యార్థులు 11 మంది ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.చంద్రశేఖర్ తెలిపారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారికి శనివారం స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నా 'నో'..!

నానో యూరియాను రైతులకు బలవంతంగా అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆర్‌బికె, సొసైటీల్లో విక్రయాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ఎరువుల బస్తాలు కావాలంటే నానో యూరియా బాటిల్స్ కొనుగోలు చేయాలని నిబంధనలు పెడుతున్న పరిస్థితి కొనసాగుతోంది. యూరియా ఎరువుకు నానో ప్రత్యామ్నాయం కాదంటూ రైతులు నొక్కి చెబుతున్నారు. పూర్తిస్థాయి సాంకేతిక అనుమతులు లేకుండా నానో యూరియాను మార్కెట్లోకి తెచ్చారన్న విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

- నానో యూరియాపై రైతుల విముఖత
- ఆర్‌బికె,సొసైటీల్లో విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి
- యూరియాకు సరికాదంటున్న రైతులు
- పూర్తిసాంకేతిక అనుమతులు రాకుండా మార్కెట్లోకంటూ విమర్శలు
- ఖరీఫ్‌లో అమ్మకాలకు 2,500 బాటిల్స్





ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వ్యవసాయ రంగంలో యూరియా ఎరువుకు బదులుగా లిక్విడ్ రూపంలోని నానో యూరియా వాడలంటూ కేంద్రం ప్రభుత్వం రైతులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. నానో యూరియా వాడేందుకు రైతులు తీవ్ర విముఖత వ్యక్తం చేస్తున్నా లక్ష్య పెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా రైతాంగంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. జిల్లా రైతులు ఎక్కువగా పలుకులుగా ఉన్న యూరియానే వ్యవసాయంలో వాడతారు. యూరియా ఎరువుకు ఇస్తున్న సబ్సిడీ నుంచి తప్పుకోవాలని మోడీ సర్కార్ ఆలోచనకు దిగింది. లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియాను మార్కెట్లోకి తెచ్చింది. దీనికి పూర్తిస్థాయిలో సాంకేతిక అనుమతులు రాకుండానే మార్కెట్లోకి తెచ్చారనన్న విమర్శలు సైతం ఉన్నాయి. లిక్విడ్ రూపంలో ఉన్న నానో యూరియా అర లీటర్ బాటిల్స్ రూపంలో మార్కెట్లోకి తెచ్చారు. ఎకరాకు ఒక బాటిల్ వాడితే సరిపోతుందని, అవసరమైతే మాత్రమే మరో బాటిల్స్ ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 16 లక్షల ఎకరాల్లో వ్యవసాయ సాగు సాగుతోంది. వరి, పామాయిల్, మామిడి, పొగాకు, మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలను రైతులు పండిస్తున్నారు. వ్యవసాయ సాగులో యూరియా ఎరువుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. వరిసాగులో కనీసంగా ఎకరాకు రెండు బస్తాల వరకూ ప్రతి సీజన్‌లో రైతులు వినియోగిస్తారు. ఉద్యానవన పంటల్లో మరింత ఎక్కువగా యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుంది. నానో యూరియా వద్దని రైతులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మార్కెఫెడ్ ద్వారా ఏటా సహకార సంఘాలు (సొసైటీలు), ఆర్‌బికెలకు టార్గెట్లు పెట్టి అప్పగిస్తోంది. దీంతో సొసైటీ సిబ్బందికి ఏం చేయాలో తెలీక రైతులకు అంటగట్టేందుకు అనేక నిబంధనలు తెరపైకి తెస్తున్నారు. సొసైటీలు, ఆర్‌బికెల్లో యూరియాతోపాటు, డిఎపి వంటి ఇతర ఎరువులు కొనుగోలు చేసే రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. గడిచిన ఖరీఫ్‌లో జిల్లాలో 2,500 నానో యూరియా బాటిల్స్‌ను మార్కెఫెడ్ ద్వారా సొసైటీలకు, ఆర్‌బికెలకు ఇచ్చారు. రైతులు నానో యూరియా వాడేందుకు ఇష్టపడకపోవడంతో చాలా చోట్ల నిల్వ ఉండిపోయినట్లు తెలిసింది. రబీలో వాటిని, కొత్తగా మరికొన్ని బాటిల్స్ అంటగట్టాలని చూస్తున్నారు. నానో యూరియా అర లీటర్ బాటిల్ ఖరీదు రూ.200 ఉంది. యూరియా బస్తా ఖరీదు రూ.260 పలుకుతోంది. పలుకుల యూరియా వాడేందుకు మాత్రమే రైతులు మక్కువ చూపుతుండడంతో నానో యూరియా విక్రయాలు సాగడం లేదు. దీంతో రైతులపై ఒత్తిడి తెచ్చి మరీ నానో యూరియా విక్రయించేందుకు తెగ ఆరాటపడుతున్నారు. నానో యూరియాకు సంబంధించి పూర్తిస్థాయిలో అనుమతులు వచ్చాయో లేదో ఇప్పటికీ స్పష్టత లేకుండా పోయింది. ఈ యూరియా వాడకంపై తమపై ఒత్తిడి తీసుకురావొద్దంటూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల గోడు పట్టించుకుంటుందో లేదో చూడాల్సి ఉంది.

చలో విజయవాడపై నిర్బంధం

సిపిఎస్ ఉద్యోగులకు, యుటిఎఫ్ నేతలకు నోటీసులు జారీ చేసిన పోలీసులు

ప్రజాశక్తి - భీమవరం



పోలీసుల నుంచి నోటీసులు అందుకుంటున్న యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి

సిపిఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఎపి సిపిఎస్ ఇఎ తలపెట్టిన చలో విజయవాడపై పోలీసులు నిర్బంధాన్ని విధించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, చివరకు యుటిఎఫ్ నేతలకు సైతం పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల నుంచి వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఎక్కడపడితే అక్కడ నోటీసులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎపి సిపిఎస్ ఇఎ సభ్యులతోపాటు ఉద్యోగులు ఉపాధ్యాయులు యుటిఎఫ్ నేతలు సుమారు 200 మందికి నోటీసులు అందజేశారు. దీనిలో యుటిఎఫ్ నేతలు సుమారు 80 మంది వరకూ ఉన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తికి పోలీసులు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకొని శనివారం రాత్రి గొల్లలకోడేరులో ఆయన స్వగృహానికి వెళ్లి మరి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అలాగే యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పట్టాభి రామయ్యకు యుటిఎఫ్ భీమవరం జిల్లా కార్యాలయంలో నోటీసులు అందించారు. ఇలా జిల్లా అంతా భీమవరంతో పాటు నరసాపురం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం , ఆచంట, పాలకోడేరు, ఆకివీడు, ఉండి ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేశారు. విజయవాడ వెళ్లి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఆందోళనలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విధించిన నిర్బంధం పట్ల విమర్శలు వెల్లువెతున్నాయి.

నిర్బంధాన్ని ఖండించిన యుటిఎఫ్

ఆందోళనలు చేస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అత్యంత దుర్మార్గమని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి విమర్శించారు. సిపిఎస్ రద్దు కోసం చలో విజయవాడ వెళ్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులపై నిర్బంధం విధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సిపిఎస్ రద్దు కోరుతూ ఏపీ సీపీఎస్ ఇఎ పిలుపునిస్తే యుటిఎఫ్ నేతలకు నోటీసులు అందించి నిర్బంధం విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులు పట్ల కక్షపూరితంగా వ్యవహరించడమే కాకుండా వివక్ష చూపించే విధంగా వ్యవహరించడం ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతోందన్నారు.

నరసాపురం: ఈ నెల 18వ తేదీన ఎపి సిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ధర్నాకు వెళ్లొద్దంటూ శుక్రవారం రాత్రి యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్‌కు యుటిఎఫ్ కార్యాలయంలో నరసాపురం పోలీసులు నోటీసులు అందజేశారు. యుటిఎఫ్ నేతలకు నోటీసులు ఇవ్వడాన్ని సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.మార్కండేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్ ఖండించారు. నాయకులకు నోటీసులివ్వడం, అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు.

కొనసాగిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళనలు

ప్రజాశక్తి - భీమవరం



భీమవరంలో నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

ప్రతి పక్షంలో ఉండగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మును కాజేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్ అని ఎపి జెఎసి నేతలు విమర్శించారు. పిఆర్‌సి, డిఎ అరియర్లు, పిఎఫ్, ఎపి జిఎల్ఐ లోన్లు, ఫైనల్ సెటిల్‌మెంట్లు, సరెండర్ లీవులు, మెడికల్ బిల్స్ మంజూరు, ఐఆర్ 30 శాతం, సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని కోరుతూ భీమవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అక్కడ నుంచి ప్రకాశం చౌక్ వరకూ నిరసన ప్రదర్శన చేసి సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాలూకా జెఎసి ఛైర్మన్ వి.జానకీరామ్ అధ్యక్షత వంచగా నేతలు మాట్లాడారు. ఉదోగ, ఉపాధ్యాయులు దాచుకున్న సుమారు రూ.22 వేల కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయుల అవసరాలకు ఇవ్వకుండా తన అవసరాలకు జగన్ వినియోగించుకున్నారన్నారు. బకాయిలు ఇవ్వాలని అడిగితే మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నికలకు ఇంకా 20 నుంచి 30 రోజులు ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయాలని, లేని పక్షంలో జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ఎలా సిద్ధం అంటున్నారో అలాగే ఉద్యోగులు కూడా దేనికైనా సిద్ధమే అని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ నెల 20 వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే నిరసన ర్యాలీ, కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు, 27వ తేదీన చలో విజయవాడకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎంవి.సత్యనారాయణ, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.రమణ, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సాయివర్మ, పెన్షన్ సంఘం నాయకులు కె.కామరాజు, సిహెచ్.అప్పారావు, ఎన్‌జిఒ నాయకులు కె.కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పటి వరకూ నెరవేర్చలేదని తాడేపల్లిగూడెం జెఎసి ఛైర్మన్ జి.చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగుల తాడేపల్లిగూడెం జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరుతూ తాలూకాఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడారు. ఒక నియంతలా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నెల 20వ తేదీన ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టను న్నామన్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే 27న చలో విజయవాడ చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి కో కన్వీనర్లు పి.శివప్రసాద్, బివి.నయరాయణ, షేక్ వెంకన్న సాహెబ్, ఉపాధ్యక్షులు కె.యహోన్ పాల్గొన్నారు.

నరసాపురం : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎపి జెఎసి అధ్యక్షుడు మామిళ్ల రామ సుబ్బారావు డిమాండ్ చేశారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యమ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.మార్కండేయులు, ఎన్‌వి.సత్యనారాయణ, యు.రాజశ్రీ, టి.సురేష్, కె.పుల్లాజి, కనకదుర్గ, మీనాక్షి, పి.శ్రీనివాస్, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు జెఎసి ఛైర్మన్ గుడాల హరిబాబు అధ్యక్షతన వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఎఎన్ఎంలకు యాప్‌ల భారాన్ని తగ్గించాలని, సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జెఎసి కన్వీనర్ వేగేశ్న మురళీకృష్ణరాజు, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీనారాయణ, ఎస్‌టియు నాయకులు వి.ఉదయ్‌కుమార్, ఎపిటిఎఫ్ నాయకులు భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ వేగేశ్న మురళీకృష్ణంరాజు, యుటిఎఫ్ నాయకులు జి.లక్ష్మీనారాయణ, క్రాంతి కుమార్, పిల్లి శ్రీనివాస్, కె.త్రినాథ్, జగ్గారావు పాల్గొన్నారు.

భూ హక్కుల చట్టం రద్దుకు సంతకాలు సేకరించాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్



మాట్లాడుతున్న శైలజ

భూ హక్కుల యాజమాన్య చట్టం రద్దు కోసం ప్రజల నుంచి సంతకాల సేకరణ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కమిటీ తీర్మానించింది. శనివారం తణుకు బార్ అసోసియేషన్ హాల్ వద్ద ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు వి.శైలజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ భూ యాజమాన్యం పొట్ట కొట్టే చీకటి చట్టం రద్దయ్యే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఆమోదించని ఈ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం ఆమోదించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టులో కేసు వేసినట్లు ఆమె తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ కోర్టుకు ఉండే హక్కులను తగ్గించడానికి ఈ చట్టాన్ని రాజకీయ నాయకులు తీసుకొచ్చారన్నారు. ఈ చట్టం అమలు జరిగితే అవినీతికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని మునిస్వామి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.వేణుగోపాల చౌదరి, జిల్లా కమిటీ సభ్యులు కౌరు వెంకటేశ్వర్లు ,ఈ విజయభాస్కర్, పి వెంకట్ పి .నగేష్ ఎం. మణికంత తేజ పి రాజారావు తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల పట్టాల ప్రింటింగ్‌కు టెండర్లు ఆహ్వానం

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేసే ఇళ్ల పట్టాలను ప్రింట్ చేసేందుకు సీల్డ్ కవర్ ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఏజెన్సీలు, కంపెనీలు, ఇతరులు ఎవరైనా సీల్డ్ కవర్ ద్వారా టెండర్ ఈ నెల 19వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు భీమవరం కలెక్టర్‌లోని జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ విభాగంలో సంప్రదించాలని కోరారు.

ప్రజాసేవకే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు : ముదునూరి

ప్రజాశక్తి - మొగల్తూరు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ముదునూరి ప్రసాదరాజు

ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గర చేసేందుకే సచివాలయ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండల కేంద్రం మొగల్తూరులోని వివిధ ప్రాంతాల్లో రూ.1,66,48,000 నిర్మించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మొగల్తూరులోని సత్రవపాలెంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గోగులమ్మ పేటలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, ముక్కువారి వీధి శివాలయం వీధిలో రూ.30, లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డు, భవాని కాలనీలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. భవానికాలనీలో రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పరిపాలనకు అనువైన పంచాయతీ భవనాలను నిర్మించుకున్నట్లు తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో 45 గ్రామాల్లో ఒక్కోక సచివాలయాలు రూ.40 లక్షలతో నిర్మించామని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో ఒక రైతు భరోసా కేంద్రం, ఒక సింగల్ బెడ్ హాస్పిటల్ నిర్మించామన్నారు. ఉపాధి హామీ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసినట్లు చెప్పారు. గ్రామంలో తాగునీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామన్నారు. మొగల్తూరు గ్రామానికి అనుసంధానమైన అన్ని రోడ్లను నిర్మించుకున్నామన్నారు. పడమటిపాలెం వెంప రోడ్డు త్వరలో పూర్తి చేస్తామన్నారు. మొగల్తూరు గ్రామానికి ప్రధాన సమస్యగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను కూడా భవిష్యత్తులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీగా నిర్మిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి టెక్నికల్ టీమ్‌తో అంచనాలు వేయిస్తున్నామన్నారు. త్వరలో ఆ సమస్య కూడా తీరుతుందని చెప్పారు. నాడు-నేడు పనుల్లో పాఠశాలలు, ఎలిమెంటరీ స్కూల్ అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాపూజీ, సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, బోనం నరసింహారావు, ఎంపిటిసి సభ్యులు దుసనపూడి మహేశ్వర దొరబాబు, రేవు నారాయణమూర్తి, కర్రి ఏసుబాబు, తన్నీటి గిరి, పాల రాంబాబు, కొల్లాబత్తుల రవికుమార్, కొండ ఆదాము, లింగం ఏసుబాబు, ఆకన దొరబాబు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - వీరవాసరం

లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై ప్రతి ఉద్యోగి, విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని న్యాయవాదులు కెవి.రమేష్, సి.జ్వాలాశ్రీనివాస్ అన్నారు. వీరవాసరం ఎస్ఎంబిటిఎవి, ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. భీమవరం మండల న్యాయసేవాధికారి సంస్థ ఛైర్మన్, మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన పోష్ యాక్ట్‌పై నిర్వహించిన ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమానికి హాజరైన న్యాయవాది కెవి.రమేష్ మాట్లాడారు. ప్రస్తుతం 17 శాతం మంది మాదక ద్రవ్యాల వినియోగానికి గురవుతున్నారన్నారను. ధూమపానం, మద్యపానం, గుట్కా, గంజాయి వంటి వాటిని సమాజంలో లేకుండా చేయడానికి విద్యార్థులు ముందుండాలన్నారు. ఉన్నత విద్యనభ్యసించినవారే ఎక్కువగా డ్రగ్స్ కేసుల్లో పట్టుపడుతున్నారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం మంచిది కాదన్నారు. కళాశాలలోస్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మరో న్యాయవాది జ్వాలా శ్రీనివాస్ 2013లో వచ్చిన లైంగిక వేధంపుల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు లింగ బేధం లేకుండా స్నేహపూరిత వాతావరణాన్ని కలిగి ఉండాలన్నారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి

ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయిశ్రీనివాస్, తిమ్మన్న

77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం



మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంలో జాప్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎస్‌టియు 77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హెచ్చరించింది. భీమవరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జరగనున్న ఎస్‌టియు 77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభసభలో ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయిశ్రీనివాస్, హెచ్.తిమ్మన్న మాట్లాడారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను అభివృద్ధి చేయడం ఆహ్వానిస్తున్నామని, వీటి అమలులో ప్రధానోపాధ్యాయులను బాధ్యతలుగా చేసి వేధించడం సరికాదన్నారు. 117 జిఒ ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం ఆందోళనకరమన్నారు. ఉపాధ్యాయుల పని భారాన్ని 40 శాతానికి, పెంచడం తరగతి గదిలో విద్యార్థుల సంఖ్య 60 శాతానికి పెంచడం, ఒకే మీడియం పేరుతో బలవంతంగా రుద్దడం దారుణమన్నారు. ప్రతి ఏడాది మెగా డిఎస్‌సిని ప్రకటిస్తామని చెప్పి, ఐదేళ్లలో 25 వేల పోస్టులున్న డిఎస్‌సిని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు సర్వీస్ వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులపై షెడ్యూల్ విడుదల చేయడం ముందున్న తక్షణ కర్తవ్యమన్నారు. ఒకటిన్నర దశాబ్ద పోరాటం చేసి రద్దు చేసుకున్న అప్రెంటిస్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలనే ఆలోచనతో ఉన్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, ఎంవిఎస్ఎన్.ప్రసాద్, సుబ్రహ్మణ్యంరాజు, గంట మోహన్, ఎస్.రామచంద్రరావు, చంద్రశేఖర్, కె.ఎర్రయ్య, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్‌టియు నాయకులు పాల్గొన్నారు.



పిహెచ్‌సిని ప్రారంభించిన గుడాల గోపీ

లంకలకోడేరులో పిహెచ్‌సి ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని లంకలకోడేరులో రూ.1.49 కోట్లతో నాడు-నేడు నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో ఎంతోమందికి వైద్య సేవలు లభిస్తాయన్నారు. శివదేవునిచిక్కాల, బల్లిపాడుగరువు, దగ్గులూరు, లంకలకోడేరు, అరట్లకట్ట, కాపవరం, వడ్లవానిపాలెం, ఆగర్రు, ఆగర్తిపాలెం, సగంచెరువు, కొత్తపేట, దిగమర్రు, బాడవ గ్రామాల్లో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజలకు అతి చేరువలో మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో ఈ సచివాలయాలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎఇ మూర్తి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎన్.వెంకటరెడ్డి, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజిని, డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, డాక్టర్ నవ్య జీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవింద రాజులునాయుడు, ఎఎంసి ఛైర్మన్ ఎస్.నరసయ్య, వైస్ సర్పంచి సత్యనారాయణరాజు, ఎంపిటిసి సభ్యులు ధనలక్ష్మి, వైస్ ఎంపిపి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎఎస్ఎన్ఎం సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి, ఫిబ్రవరి మొదటి వారంలో జరిగిన 3, 5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజారాజేశ్వరి విడుదల చేశారు. మూడో సెమిస్టర్ మొత్తం 151 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 143 మంది (95 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఐదో సెమిస్టర్ మొత్తం 283 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 246 మంది (87 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపల్ రాజారాజేశ్వరి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ కమిటీ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కాళ్ల

అభివృద్ధికి కృషి చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు కోరారు. మండలంలోని జువ్వలపాలెంలో గోకరాజు నరసింహరాజు నగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. జిల్లా ప్రజా పరిషత్ సహాయ నిధుల ద్వారా సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పద్మిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపిపి పి.శిరీష విశ్వనాథరాజు, ఉప సర్పంచి కలిది లక్ష్మీపతిరాజు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రుద్రరాజు రామకృష్ణంరాజు, బొండాడపేట సర్పంచి గొళ్ల పండు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న వెంకటేశ్వరరావు

ముగిసిన రహదారి భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభ పాలకొల్లు సెయింట్ మేరీస్ హైస్కూల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు బహుమతులు అందించారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కోరారు. క్విజ్ పోటీల్లో జి.జెమిమారత్నం, డి.అలాంక్ష, పి.హారిక మొదటి మూడు స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిబిన్, కరస్పాండెంట్ ట్రెస్సా మాథ్యూ, జెవి.సురేష్ పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి - నరసాపురం

గోదావరి గట్టున శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ వద్ద వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆర్ కె నృత్య సంస్థ డైరెక్టర్ నాట్యచారిణి కళా భూషణ్ వలవల అనంతలక్ష్మీదేవి శిష్య బృందం 25 మంది సూర్య నమస్కారాలు, సూర్యాష్టకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నాట్యాచారి బృందానికి ధ్రువపత్రాలు అందించారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న వక్తలు

పేదలకు చీరలు, బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా పేదవారికి చీరలు, దుప్పట్లు పంపిణీ, బియ్యం వంట సరుకులు అందించారు. జోన్ ఛైర్‌పర్సన్ ఆలపాటి లక్ష్మి చేతులమీదగా వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కొండరు (శ్రీలక్ష్మి) పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు స్వీట్స్ హాట్స్‌తో పాటు స్కెచ్ పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, కార్యదర్శి వివర్.గుప్తా, డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.

'టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి'

ప్రజాశక్తి - ఉండి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఉప్పులూరులో శనివారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం ఇంటింటికీ మన రామరాజు కార్యక్రమంలో ఎంఎల్ఎ రామరాజు సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యర్రా లక్ష్మీ హృషికేశ్వరరావు, వైసిపి నాయకులు కొక్కు కేశవరావు టిడిపిలో చేరారు. వీరికి మంతెన రామరాజు టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ప్రతిఒక్కరూ టిడిపికి భాగస్వాములు కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం హృషికేశ్వరరావు, కేశవరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, పార్టీ మండలాధ్యక్షులు కమిలెంట నాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు లోకం సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు



నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

నాటు తుపాకులు కలిగిన నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు తుపాకులు కలిగిన నలుగురు వ్యక్తులను ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిడమర్రు సిఐ సుభాష్, గణపవరం ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు అరెస్టు చేశారు. తమిళనాడుకు చెందిన నక్కల శివకుమార్, మేనపాం రవి, నక్కల మురళి, నక్కల అజయ్‌లు నాటు తుపాకులతో ఉన్నట్లు సమాచారం రావడంతో వారిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసులు మాట్లాడుతూ గణపవరం, నిడమర్రు ప్రాంతాల్లో వర్షాకాల అనుమతి లేని నాటు తుపాకులతో చేపల, రొయ్యల చెరువులపై పక్షులను వేటాడేందుకు ఉపయోగిస్తే చెరువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పక్షులను వేటాడేవారికి ఆశ్రయం కల్పించిన అధికారాలను పరిరక్షణలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్ఐ వెంకటేశ్వరరావు, సిబ్బంది రత్నప్రసాద్, శంకర్, పిసి కాంతయ్య, అజయ్, శివాజీ, సంధ్యారాణి, జగపతిలను ఇంచార్జ్ ఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారు.



రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన రాధాకృష్ణ

దర్భరేవులో రంగా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని దర్భరేవులో వంగవీటి రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నరసాపురంలోని జక్కం బాబ్జి ఇంటి వద్ద నుంచి రంగా అభిమానులు భారీ మోటార్ సైకిల్‌ర్యాలీతో దర్భరేవు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వంగవీటి రాధా, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎంఎల్ఎ మాధవ నాయుడు, టిడిపి నరసాపుర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, జనసేన ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని ఆయన తనయుడు వంగవీటి రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు చల్లా దానయ్య నాయుడు, కోటిపల్లి సురేష్, వెంకటేశ్వరరావు, కొండేటి కృష్ణ, బళ్ల వెంకటేశ్వరరావు, వలవల నాని పాల్గొన్నారు.

మంత్రి కొట్టును కలిసిన డిఎస్‌పి మూర్తి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్ఆర్‌విఎస్ఎన్.మూర్తి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణను స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీల్లో భాగంగా మూర్తి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ డిఎస్‌పిగా పని చేసిన శరత్‌రాజ్‌కుమార్ బదిలీపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో బదిలీపై ఇక్కడికు వచ్చిన మూర్తి శనివారం మంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మూర్తిని మంత్రి అభినందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేని ధోరణి అవలంబించాలన్నారు. తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

పివిఎల్ నరసింహరాజు

ప్రజాశక్తి - ఉండి

పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని యండగండి రెండో సచివాలయ పరిధిలో శనివారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పివిఎల్.నరసింహరాజు ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అనంతరం పివిఎల్.నరసింహరాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలోనూ భారీ మెజార్టీ కట్టబెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోగులమండ చిన్నకృష్ణమూర్తి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, నాయకులు గొర్రుముచ్చు సుందర్‌కుమార్, గుండు నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి - నరసాపురం

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి అన్నారు. స్థానిక వైఎన్.కళాశాలలో నూతనంగా ఓటు హక్కు పొందిన విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ రాజ్యలక్ష్మి మట్లాడారు. ఓటు హక్కు వజ్రాయుధమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎన్.కళాశాల అధ్యాపకులు రంగి నీడి పార్ధ సారధి, చినిమిల్లి శ్రీనివాస్, గంధం రామకృష్ణ, ప్రభాకర్, అందే లక్ష్మి, చల్లా పద్మావతి, తాయారు, బండి స్వర్ణలత పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్ పనులను కేంద్రం బృందం సభ్యులు శనివారం పరిశీలించారు. మండలంలోని ఎల్‌బి.చర్ల గ్రామ సచివాలయం వద్ద సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రతినిధులు కె.రాఘవేంద్ర, రాన్‌సేన్‌నేగి జలజీవన్ పనుల ప్రగతిపై స్థానిక అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు. ఇంటిటికి తాగునీరు, స్వచ్ఛభారత్‌లో మరుగుదొడ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్‌లో వాటర్ కనెక్షన్ కొత్తవి ఎన్ని ఇచ్చారని ఆరా తీశారు. రిజిస్టర్లలో వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, జల జీవన్ మిషన్ గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేంద్ర అధికారి కె.రాఘవేంద్ర గ్రామస్తులతో తెలుగు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తాగునీరు స్వచ్ఛతపై ఫ్లోర్ టెస్ట్ చేయించారు. అనంతరం స్థానిక పాఠశాలలో మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుబ్బల యమునా, జిల్లా తాగునీటి కార్యనిర్వాహక ఇంజినీర్ ఎఎస్.రామస్వామి, జిల్లా డిపిఎం నవాజ్, జిల్లా కో-ఆర్డినేటర్ వరప్రసాద్, స్వచ్ఛభారత్ మిషన్ కో-ఆర్డినేటర్ దినేష్, గ్రామ కార్యదర్శి పొత్తూరి లక్ష్మీపతిరాజు, నాయకులు గుబ్బల భానుమూర్తి, బొడ్డు ఆశిష్‌కుమార్ పాల్గొన్నారు.

'మూడు రాజధానుల పేరుతో నిలువు దోపిడీ'

ప్రజాశక్తి - పాలకొల్లు

మూడు రాజధానుల పేరుతో సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ని నిలువు దోపిడీ చేశారని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిన్నటిదాకా మూడు రాజధానులు మాట పలికిన వైసిపి నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటుందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత సిఎం జగన్‌దే అన్నారు. చంద్రబాబు మహోన్నతంగా ప్రారంభించిన అమరావతిని కావాలనే అడ్డుకున్నారని విమర్శించారు. రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్‌కు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచస్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఉండి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాదులు

చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయ విజ్ఞాన సదస్సు న్యాయవాది అంబేద్కర్ అన్నారు. మండలంలోని చెరుకువాడ సర్పంచి కొండవీటి సాంబశివరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో న్యాయవాదులు అంబేద్కర్, బంటుమిల్లి సురేష్ మాట్లాడారు. వాహన చట్టంలో భాగంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాన్ని ఇవ్వకూడదన్నారు. ప్రతిఒక్కకరూ తమ వాహనానికి ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. పిఎల్‌వి పాలూరి బాలాజీ మాట్లాడుతూ లీగల్ నోటీసు, ప్రామిసరీ నోట్‌లపై అవగాహన కలిగి ఉండాలని, లేకపోతే మోసాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.రవీంద్ర, మండల విస్తరణాధికారి ఎ.కొండలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి కేశిరెడ్డి గోపాలకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాలకు తాగునీరందించడమే లక్ష్యం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

గ్రామాల్లో శివారు ప్రాంతం వరకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామం రాజీవ్ నగర్ వద్ద నుంచి పితాని మెరక, వైఎస్ పాలెం మీదుగా రామన్నపాలెం రూ.2.70 కోట్లతో నిర్మించిన రహదారిని ఆయన శనివారం ప్రారంభించారు. వైఎస్.పాలెం పంచాయతీ పరిధిలో రూ.62.2 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా వైఎస్.పాలెం పంచాయతీ పరిధిలో ఆకానీవారితోట, మేడిది మెరక, నాజేటిపాలెం, పితానిమెరక, టిఎస్ మెరక, వైఎస్ పాలెం, నివాస ప్రాంతాలకు రక్షిత తాగునీటి నూతన పైపులైను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, దొంగ మురళీకృష్ణ, ఎఎంసి మాజీ వైస్‌ఛైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, చాగంటి సత్యనారాయణ, మైలాబత్తుల శ్రీను, గోగులమండ సుగుణరావు, ఎం.సువర్ణరాజు, కడలి ఆదినారాయణ, మల్లేశ్వరరావు, పరసా శ్రీను, ఆర్అండ్‌బి డిఇ కిరణ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఇ టి.లోకేష్ పాల్గొన్నారు.

కర్పూరి ఠాకూర్ సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి - ఆచంట

అత్యంత వెనుకబడిన తరగతుల్లోని నాయీ బ్రాహ్మణ సామాజిక తరగతికి చెందిన జన నాయక్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, కర్పూరి ఠాకూర్ చేసిన సేవలు వెలకట లేనివని బ్రాహ్మణుల సౌర వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు తోటపల్లి సత్యనారాయణ కొనియాడారు. కర్పూరి ఠాకూర్ 36వ వర్ధంతి వేడుకలను స్థానిక మదన గోపాలసా ్వమి ఆలయం సమీపంలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు తరగతుల అభ్యున్నతికి నిబద్ధతతో కూడిన నాయకత్వంతో దేశ సామాజిక రాజకీయ కూర్పుపై చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సంఘం అధ్యక్ష కార్యద ర్శులు అలజింగ్ శ్రీను, మల్లువలస రమేష్, జిల్లా ఉపాధ్య క్షులు పట్నాల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు, చిక్కాల అరుణ్ కుమార్, మల్లువలస రత్న శ్రీను, మల్లువలస సత్యనారా యణ, పిచ్చుకల విశ్వనాథం, తోటపల్లి నాగేంద్ర, చింతల పూడి రమేష్, గంటి కృష్ణమోహన్, మల్లువలస జితేంద్ర, దుర్గాప్రసాద్, పట్నాల సత్యనారాయణ పాల్గొన్నారు.

19 నుంచి గోస్తనీ నది తీర్థోత్సవాలు

అన్ని ఏర్పాట్లూ పూర్తి

నిర్వాహకులు గాదిరాజు కృష్ణంరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు శివారు మోగల్లు గ్రామంలోని గోస్తని నది వద్ద ఈ నెల 19వ తేదీ నుంచి 21 వరకు గోస్తనీ 93వ తీర్థోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహుకులు డాక్టర్ గాదిరాజు కృష్ణంరాజు తెలిపారు. తీర్థోత్సవాలను పురస్కరించుకుని నది వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం సాయంత్రం కమిటీ సభ్యులు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గాదిరాజు కృష్ణంరాజు, అయ్యగారి హనువ అంతరావు, కొత్తపల్లి సూర్యనారా యణరాజు మాట్లాడారు. ఈ పుణ్యక్షేత్రం నది వద్ద 93 సంవ త్సరాలుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నా మన్నారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నసమారాధన, శ్రీకోదండ రామ, శ్రీవెం కటేశ్వ రస్వామి వార్ల కళ్యాణం, తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీర్థోత్స వాలకు వచ్చి స్వామివార్లను దర్శించుకుని తీరోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో గాది రాజు లక్ష్మణరాజు, సీతారామరాజు, అయ్యగారి హను మంతరావు, గాదిరాజు సీతారామరాజు, కొత్తపల్లి సూర్య నారాయణరాజు, వేగేశ్న గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - నరసాపురం

స్థానిక వైఎన్.కళాశాలలో పిఎం విశ్వకర్మ యోజన పథకంలో కుట్టు మిషన్ శిక్షణా తరగతులు పది రోజులుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శిక్షణను పూర్తి చేసుకున్న ఏడు బ్యాచ్‌లకు సర్టిఫికేట్ ప్రదానం చేశారు. జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సింక్రో సర్వ్ వ్యవస్థాపకుడు అడపా రాజాసురేష్‌కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 18 రంగాల వారికి శిక్షణను ఇచ్చేట్లుగా ప్రణాళికను తయారు చేశారన్నారు. వారికి చేయూతగా బ్యాంక్ వారితో రుణాలను పొందే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. తమకు ఆరు రోజుల శిక్షణ సమయానికి రూ.మూడు వేలు, ఒక వెయ్యి అదనంగా ఇస్తారని, రూ.15 వేల విలువైనకిట్ అందిస్తారన్నారు. ఈ శిక్షణా తరగతులు నిర్వహించుకోవడానికి వసతిగా కళాశాలను ఇచ్చిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ టిఎం.నరసింహరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బెజవాడ వెంకటరత్నం, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, సిహెచ్.రవికుమార్, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

ప్రజాశక్తి - ఉండి

దశాబ్దాలుగా ఎలాంటి అభ్యున్నతికి నోచుకోక వెనుకబాటుకు గురవుతున్న బుడగ, బేడ జంగాలు హక్కుల సాధనకు సంఘటిత పోరాటాలకు సమాయత్తం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఉండి జంగాల కాలనీలో శనివారం నిర్వహించిన బుడగ బేడ జంగాల సంఘ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బుడగ జంగాలు సంచార జీవనం సాగిస్తూ ఎలాంటి అభివృద్ధికి నోచుకోక తీవ్ర వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. వారి సామాజిక జీవన విధానాన్ని గమనంలోకి తీసుకోకుండా తరతరాలుగా ఎస్‌సిలుగా కొనసాగుతున్న వీరిని బిసిలుగా పరిగణించడం అన్యాయమన్నారు. బుడగ జంగాల హక్కుల సాధనకు జరిగే ఉద్యమ, పోరాటాల్లో సిపిఐ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఉభయగోదావరి జిల్లాల సంచార పరదేశుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాంప్రసాద్, జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, సిద్ధాబత్తుల పరబ్రహ్మం, బుడగ బేడ జంగాల సంఘ నాయకులు కె.మోహనరావు, బయలపాటి వెంకటరమణ పాల్గొన్నారు.

వాలంటీర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - నరసాపురం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామ వాలంటీర్ బొక్క సాయిబాబు కుటుంబ సభ్యులను శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరామర్శించారు. ఇటీవల తూర్పుతాళ్లు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సాయి మరణించాడు.

'రైతుల సమస్యల పరిష్కారంలో వైసిపి విఫలం'

ప్రజాశక్తి - మొగల్తూరు

అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో వైసిపి పూర్తిగా విఫలమైందని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు విమర్శించారు. మొగల్తూరులో ఆ పార్టీ మండలాధ్యక్షులు గొప్పల నాగరాజు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూడు తొలగించాలంటూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డెల్టా తీరమైన మొగల్తూరు మండలంలో కాలువలు అధునికీకరణ చేయలేదన్నారు. సాగు, తాగు నీటికి ఎంతగానో ఉపయోగపడే ప్రధాన కాలువలు సైతం పూడిక తీయకపోవడం దారుణమన్నారు. దాళ్వా సాగుకు చేలకు సమగ్రంగా నీరందాలంటే ఈ కాలువలే శరణ్యమన్నారుర. కాలువల్లో పెరిగిపోతున్న గుర్రపుడెక్క, తూడు, వ్యర్థాలతో సాగునీటి ప్రవాహం ఆటంకంగా మారిందన్నారు. దీంతో సాగునీరందక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మొగల్తూరు ప్రధాన కాలువ నీటిని తీరంలో అనేక మంచినీటి ప్రాజెక్టులు ఆధారపడి ఉన్నాయన్నారు. యుద్ధప్రాతిపదికన తూడు, గుర్రపు డెక్క, వ్యర్థాలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్వాని ఏడుకొండలు, కత్తిమండ ముత్యాలరావు, పాలా రాంబాబు, గోపాలం, జోగి పండు, వెలిది పుల్లారావు, గుండు రాజా, పంపన భగవాన్, డోల్ల రత్నంరాజు, కొల్లాటి భోగరాజు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన అంగర

ప్రజాశక్తి - పాలకొల్లు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లి నివాసంలో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ శనివారం కలిసి జిల్లా రాజకీయ పరిస్థితులను వివరించారు. టిడిపి, జనసేన మేనిఫెస్టోలో బిసిలకు మరింత మేలు జరిగే విధంగా ఉండాలని మాజీ ఎంఎల్‌సి అంగర కోరారు. ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వంలో ఏవిధమైన రుణాలు రాక బిసిలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. మరిన్ని పథకాలు అందుబాటులో ఉండేలా మేనిఫెస్టోలో చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు దళితుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వైసిపి పాలనలో దగాపడ్డ దళితుల సమస్యలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల దళితుల ఆత్మీయ సమావేశాన్ని 18వ తేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు నిడదవోలు పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎద్దు ఏసుపాదం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దళితుల ఓట్లతో అధికారంలోకొచ్చిన సిఎం జగన్ దళితులను దగా చేశారని, మోసపోయిన దళితులంతా చలో నిడదవోలు సమావేశానికి రావాలని పిలుపుని చ్చారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని టిడిపి ఎంఎల్‌ఎలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజ కవర్గ ఇన్‌ఛార్జులు, పార్లమెంట్ అధ్యక్షులు, రాజేష్ మహాసేన వ్యవస్థాపకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపల్లి రాజేష్, టిడిపి ఎస్‌సి సెల్ నాయకులు పాల్గొనున్నారని తెలిపారు.

'అసమర్థ ముఖ్యమంత్రి జగన్'

పోడూరు : ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టను నాశనం చేసి, మూడు రాజధానుల పేరుతో ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా చేసిన అసమర్థ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ప్రజల వద్దకు పితాని పాదయాత్రలో భాగంగా ఆయన శనివారం మండలంలోని కవిటం గ్రామంలో ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి, జనసేన పార్టీలకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, మేడపాటి గంగాధర్ రెడ్డి, బొంతు కాశీ, బొక్కా నాగేశ్వరరావు, జనసేన నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.